# రైలు ప్రమాదంలో మృతి చెందిన చుక్కల దుప్పిని కోసి వాటాలు పంచు కున్న నలుగురిపై కేసు నమోదు






శుక్రవారం 10 ఏప్రిల్ 2026 పేజీలు : 8


# నిధుల కోసం గొడ్డలి వేటు!

రూ. లక్షకు విక్రయం..

పాలకవర్గంపై ఎంపీడీవోకు గ్రామస్తుల ఫిర్యాదు

కనికి జీపీలో 1500కు పైగా చెట్లు నరికివేత



# నవ్వేగావ్ గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



ఎస్.సి,ఎస్.టి రైతులకు 100% సబ్సిడీ అందుబాటులో ఉంది

నాలుగు సంవత్సరాల పాటు ఎకరాకు 4,200/ఇంటర్ క్రాప్ట్ ఖర్చులకు ప్రభుత్వ సహాయం

# మార్కెట్ ఏరియాలో సుందరీకరణ పనులు ఎప్పటికి పూర్తి అయ్యేను...?



తమ బాధలు తీరేది ఎప్పుడోనని ఆవేదనలో వ్యాపారస్తులు, వాహనదారులు, ప్రజలు



# నకిలీ విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



# రైలు ప్రమాదంలో మృతి చెందిన చుక్కల దుప్పిని కోసి వాటాలు పంచు కున్న నలుగురిపై కేసు నమోదు

**ఒకరు పరారీ లో ఉండగా ముగ్గురికి రిమాండ్:**
**సిర్పూర్ (టి) ఇంచార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్:**

**ఏప్రిల్ 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రేంజ్ పరిధిలోని పెద్ద బండ అటవీ ప్రాంతంలో రైలు ప్రమాదంలో మృతి చెందిన చుక్కలు దుప్పిని ముక్కలుగా కోసి వాటాలు పంచుకున్న నలుగురిపై కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్ విధించినట్లు ఒకరు పరారీ ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. సిర్పూర్ (టి)ఇంచార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్ రేంజ్ పరిధిలోని పెద్దబండ అటవీప్రాంతం లో రైలు ప్రమాదంలో మృతి చెందిన చుక్కలు దుప్పిని ముక్కలుగా కోసి వాటాలు పంచుకున్న నలుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేశామని అన్నారు.రుద్రారం గ్రామానికి చెందిన ఎల్లందుల రాజశేఖర్, శనిగరపు కొమురయ్య, మహారాష్ట్ర వాసి చౌదరి అంబదాస్ లను పట్టుకొని ముగ్గురిని సిర్పూర్ (టి) జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వీరికి 14 రోజుల రిమాండ్ విధించి నట్లు తెలిపారు.ఇస్గావ్ గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి బుర్ర



చిరంజీవి అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని అన్నారు. అతి త్వరలో వీరిని కూడా పట్టుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు, రైలు లేదా ఏ ఇతర కారణాలతో అయినా వన్యప్రాణులు చనిపోతే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని, వాటిని మాంసం కోసం వినియోగించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కేసుని విచారించిన వారిలో డియార్వో శశిధర్ బాబు, ఎఫ్బివోలు రవీనా, అరవింద్, షాహిద్, సంతోష్ పాల్గొన్నారు.

# పని తక్కువ ప్రచారం ఎక్కువ

**బిఆర్ ఎస్ ప్రభుత్వం ప్రారం భించిన పనులను తాము చేసినట్లు చెబుతున్నారు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 9 (ప్రజ జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పని తక్కువ ప్రచారం ఎక్కువ గా ఉందని, కేసిఆర్ ముఖ్య మంత్రి హాయాంలో ప్రారంభిం చిన పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ ప్రభు త్వం చేసినట్లు చెబుతున్నారని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మాజీ మంత్రి జోగు రామన్న గురించి మాట్లాడే ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. జోగు రామన్న హ యాంలో పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు వే సి, అనేక పనులు ప్రారంభించారని అన్నారు. రైల్వే వంతె న పనులు ఆలస్యం కావడం అనేది ఒక్క వ్యక్తి అసమర్థత వల్ల కాదు అది పరిపాలనా, సాంకేతిక, అనుమతుల సమ స్యల వల్ల జరిగిన విషయం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడే అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పడం హాస్యా స్పదంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు వేసిన పు నాదుల మీదే మీరు పనులు కొనసాగిస్తున్నారు అన్నది ప్ర జలకు బాగా తెలుసు అని వ్యాఖ్యానించారు.అభివృద్ధి పేరుతో ప్రచారం చేసుకోవడం ఒక్కటే మీ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి మాట్లా డే తీరు చూస్తే వాస్తవాల కంటే రాజకీయ ఆరోపణలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. విమానా శ్రయం విషయానికి వస్తే, అది ఒక్క వ్యక్తి ఒప్పిం చలేదనే స్థాయిలో ఉండే విష యం కాదు అది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయం, వి ధానాల మీద ఆధారపడే పెద్ద ప్రాజెక్టు అని పేర్కొన్నారు. కేటీఆర్



ని ఒప్పించలేదని ఆరోపించడం పూర్తిగా అర్థంలే ని విమర్శ అని, అభివృద్ధి అంటే మాటలు కాదు ప్లానింగ్, అమలు, పట్టుదల అవ సరం అని, అవి ఎవరి దగ్గర ఉన్నాయో ప్రజలు గమనిస్తు న్నారని అన్నారు.మీరంతా విమర్శలతో కాకుండా, నిజమైన అభివృద్ధి పనులతో ప్రజల నమ్మకం గెలుచు కోవాలని కోరుకుంటున్నాము కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. మీరు బి ఆర్ ఎస్ ప్రభు త్వం ఉన్నప్పుడు ఎన్ని పను లు చేశారు, ఎన్ని నిధులు వ చ్చాయో మీకు తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడే ముందు గతం తెలుసుకొని మాట్లా డాలని హితవు పలికారు. అయినా మీరు తెలంగాణ రాష్ట్ర సాధనలో తన ఎమ్మెల్యే పద వికి రాజీనామా చేసిన తొలి వ్యక్తి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని, మీరు ప దవుల కోసం పార్టీలు మారే వ్యక్తులు తప్పిస్తే ఆదిలాబాద్ కు చేసేది ఏమి లేదని, ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు 49వ వార్డ్ కౌన్సిలర్ ఎనుగం టి ప్రకాష్, పందిరి భూమన్న, కొండ గణేష్ తదితరులు పా ల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టేసిన వైనం.. తాళ్లతో చెట్టుకు కట్టి అవమానించిన గ్రామస్తులు...

**సంగారెడ్డి :** దామరగిద్ద గ్రామంలో అమానుషం..హెచ్‌బీఎం ఫైనాన్స్ పేరుతో అంగన్‌వాడీ టీచర్ వసంత కుమారి భర్త ప్రభాకర్ గ్రామంలోని పలువురి వద్ద డబ్బులు తీసుకొని పారిపోయాడు.. ..దీంతో అంగన్ వాడీ టీచర్ ను తాళ్లతో చెట్టుకు కట్టి గ్రామస్తులు అవమానించారు. ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## మాచవరంలో మంచినీటి చలివేంద్రం ప్రారంభం

**మాచవరం :** మండల కేంద్రమైన మాచవరం కిరాణా మర్చంట్ బజార్లో గురువారం వివిధ గ్రామాల నుండి వచ్చే బాటసారులకు , స్థానికులకు మినరల్ వాటర్ కూలింగ్ చలివేం ద్రాన్ని గురువారం నిర్వాహకులు సూరే నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. గత 30 సంవత్సరాలకు పైగా ఈ చలివేంద్రాన్ని సూరే వెంకట సుబ్బారావు కుమారులు సూర్య వెంకటేశ్వర్లు, సూరే నాగేశ్వరరావు సప్తగిరి ట్రేడర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

## నిధుల కోసం గొడ్డలి వేటు!

**కౌటాల, ఏప్రిల్ 9**

నిధుల కోసం పంచాయతీ పాలకవర్గం 'పల్లె ప్ర కృతి వనం, మెగా ప్రకృతి వనం'లోని చెట్లు నరికివేసి అమ్ముకోవడంపై ఆ ఊరి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కనికి గ్రామంలోని సర్వే నంబర్ 83/1లోని ఎకరంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. అదే సర్వే నంబర్ లోని మూడెకరాల్లో మెగా ప్రకృతి వనం, 20 గుంటల్లో శ్మశానవాటిక ఏర్పాటు చేశారు. పల్లె ప్రకృతి వనంలో 500 మొక్కలు, మెగా పల్లె ప్రకృతి వనంలో సుమారు 2 వేలు, శ్మశానవాటికలో 100 మొక్కలు నాటగా, ఆయాచోట్ల చెట్లు ఏపుగా పెరిగాయి.

నిధులు సరిపోక చెట్లు నరికి..

కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చే నిధులు సరిపోపోవడం లేదని, ఈ చెట్లను నరికి నిధులు సమకూర్చుకునేందుకు ఫిబ్రవరి 3న గ్రామ సభలో పాలకవర్గం తీర్మానించింది. దీంతో దాదాపు 1500కు పైగా నీలగిరి చెట్లను నరికి వేశారు. రూ. లక్షకు విక్రయించారు. ఈ నిధులను గ్రామ పంచాయతీ అభివృద్ధికి వినియోగించామని సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయం అధికారులకు కూడా తెలియజేశామని తెలిపారు.

పాలకవర్గంపై ఎంపీడీవోకు ఫిర్యాదు

నీలగిరి చెట్లను విక్రయించిన సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులపై చర్యలు తీసుకోవాలని కనికి గ్రామస్తులు మంగళవారం ఎంపీడీవోకు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో అభివృద్ధి పనులు గానీ, కనీసం పారిశుధ్య పనులుగాని చేయడం లేదని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామస్తులు శివరాం, భీంరావు, రోజా, రాంకుమార్, ఇస్తారి, విజయకాంత్,అశోక్, విశ్వనాథ్ తదితరులున్నారు.

## కేటీఆర్‌కు ఘనస్వాగతం

**కరీంనగర్ :** కరీంనగర్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, పుట్టా మధు, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, సుంకె రవిశంకర్, బిగాల గణేష్, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నాయకులు తుల ఉమ, రాకేష్, కొండూరి రవీందర్ రావు తదితరులు హాజరయ్యారు. తరువాత కేటీఆర్ మరియు ఇతర బీఆర్ఎస్ నేతలు జగిత్యాలకు బయలుదేరారు.

## విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి

**మధిర :** అక్షరమే ఆయుధంగా తెలంగాణ బిడ్డలు ప్రపంచంతో పోటీ పడేలా ఎదగాల న్నదే మా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురువారం మధిర నియోజకవర్గంలోని బోనకల్లులో అమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను ఆయన పంపిణీ చేసారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యా ర్థులు సులభంగా పాఠశాలకు చేరుకునేలా, వారి విద్యాభ్యాసానికి ఎటువంటి అంతరా యం కలగకుండా ముఖ్యంగా బాలికల విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, వారి భవిష్యత్తును మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అంతరాలు లేని ఆదర్శ సమాజం కేవలం విద్యతోనే సాధ్యం. అందుకే రాష్ట్రంలో ఒకేసారి 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అలాగే ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. పేద బిడ్డలు ఆకలితో చదువుకు దూరం కాకూడదని జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నాం.

# నవ్వేగావ్ గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన

**ఎస్.సి,ఎస్.టి రైతులకు 100% సబ్సిడీ అందుబాటులో ఉంది**

**నాలుగు సంవత్సరాల పాటు ఎకరాకు 4,200/ఇంటర్ క్రాప్ట్ ఖర్చులకు ప్రభుత్వ సహాయం:**

**డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలు అందించబడతాయి, ఎకరానికి 57 ఆయిల్ ఫామ్ మొక్కలు నాటాలి:**

**జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుట్ వెంకట్, ఏఓ భూక్య గిరీష్:**

**ఏప్రిల్ 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం నవేగావ్ గ్రామంలో అగ్రికల్చర్ ఆఫీసర్ భూక్య గిరీష్ అధ్యక్షతన రైతులకు ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుట్ వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిర్పూర్ (టి) వ్యవసాయ అధికారి భూక్య గిరీష్ తో కలిసి మండల కేంద్రంలోని నవ్వేగావ్ గ్రామంలో రైతు లకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ బోర్కుట్ వెంకట్ రైతుల తో ఆయిల్ ఫామ్ సాగుపై వివరించి,విశ్లేషించి, క్లుప్తకరించి అవగాహన కల్పించారు.రైతులను ప్రోత్సహిస్తూ,బోరు లేదా నీటి సౌకర్యం ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగుకు మంచి అవకాశం ఉందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగుపై నాల్గవ సంవత్సరం నుండి దిగుబడి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా 25--35 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని సూచించారు మొదటి నాలుగు సంవత్స రాలు (గర్భకాలం) ఇంటర్ క్రాప్ (ఇడవిళ్లు) సాగు చేయవచ్చని అన్నారు. నాలుగు సంవత్సరాల పాటు ఎకరాకు సంవత్స రానికి రూ4,200 నిర్వ హణ తో పాటు ఇంటర్ క్రాప్ ఖర్చులకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు.డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలు రైతులకు



అందించబడతయని అన్నారు.ఎకరాకు 57 ఆయిల్ పామ్ మొక్కలు నాటాలని సూచించారు. ఎస్సి, ఎస్టి రైతులకు 100% సబ్సిడీ ఉంటుందని తెలిపారు.తెలంగాణ ఆయిల్ పామ్ మిషన్ కింద లాభదాయ కమైన,దీర్ఘకాలిక పంటను సాగు చేయాలని అర్హులైన రైతులను అధికారులు కోరారు.వ్యవసాయ శాఖ నుండి పూర్తి సాంకేతిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.మరిన్ని వివరాలు నమోదు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని రైతులను జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుట్ వెంకట్, మండల వ్యవసాయ అధికారి భూక్య గిరీష్ కోరారు. ఈ కార్యక్రమంలో నవ్వేగావ్ గ్రామరైతులుపాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 9 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఏసీపీలు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు లతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై సమీక్ష సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, వాటిని సరఫరా చేసే దళారులు, విక్రయదారు లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి మండలానికి పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసి, సమన్వయంతో నకిలీ విత్తనాల సరఫరాపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గ్రామాల్లో ఎవరైనా అనధికారి కంగా పత్తి విత్తనాలు విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.నకిలీ, నిషేధిత విత్తనాల వాడకం వల్ల భూసారం దెబ్బతినడం, గ్లైపోసేట్ మందు అధిక వినియోగంతో ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదాలు తలెత్తే అవకాశ ముందని హెచ్చరించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని, విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నకిలీ విత్తనాల వల్ల కలిగే నష్టాలను వివరించాలని సూచించారు. లైసెన్సు లేని దుకాణాల ద్వారా విక్రయించే విత్తనాలను నకిలీ విత్తనాలు గానే పరిగణించబడతా యని, రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని తెలిపారు.డిసిపి ఎ. భాస్కర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్టు చేసి, సుమారు 14 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. విత్తనాల నాటే కాలానికి ముందుగానే పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రారంభించి విస్తృత ప్రచారం నిర్వహించా లని సూచించారు.ఈ సమావేశంలో తహసి ల్దారులు, ఏడీఏలు, ఎస్ఐలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏకగ్రీవంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులు

**శుభాకాంక్షలు తెలిపిన మంచిర్యాల ఎమ్మెల్యే**



**మంచిర్యాల, 9 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** నూతనంగా 60 డివిజన్ల తో ఏర్పాటు అయిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో కో–ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గురువారం మంచి ర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కో–ఆప్షన్ సభ్యులు కల్వల జగన్ మోహన్ రావు, కొండ పద్మ చంద్రశేఖర్, మొహమ్మద్ జుబేర్ అహ్మద్, ఫర్హీన్ తబస్సుమ్ మక్బూల్, కాడే బెంజిమెన్ ఫ్రాంక్లిన్‌లకు అధికారికంగా ధృవీకర ణ పత్రాలను కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్ అందజేశారు.ఈ కార్యక్రమానికి నగర పాలక సంస్థ మేయర్ ధర్ని మధుకర్ అధ్యక్షత వహించగా, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యతో పాటు కార్పొరేటర్లు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన కో–ఆప్షన్ సభ్యులకు మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కూడా నూతన సభ్యులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు రుచికరమైన ఆహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ హరిత**



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి** ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు రుచికరమైన మధ్యాహ్న భోజనము అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. వాంకిడి మండలంలోని బెండారా గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనికి చేసి మధ్యాహ్న భోజనం వంటశాలను, మూత్రశాలలు తరగతి గదులను, సందర్శించారు విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక పరీక్షల తీరును పరిశీలించారు. కొందరు విద్యార్థులు గైర్హాజరు కావడాన్ని గమనించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నదని అన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని విద్యలో రానించాలన్నారు. గైర్హాజరౌతున్న విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి కి 20 లక్షలు మంజూరు.ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**జన్నారం,ఏప్రిల్9(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని అక్కపెల్లి గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కోసం,అదనవు తరగతి గదుల నిర్మాణం కోసం 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు. గురువారం రోజున అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సందర్శించి గురుకులకు ఎంపికైన 28 మంది విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలకు చెందిన 28 మంది విద్యార్థులు గురుకులకు ఎంపికవడం చాల గొప్ప విషయమని,అందుకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్,ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, అంకం కరుణ, పనస మౌనిక, తరాల సుదీప, శ్రీలత, తేజ లను అభినందించారు.అలాగే పాఠశాల విద్యార్థుల కోసం కంప్యూటర్లు సమకూర్చిన దిక్సూచి ఫౌండేషన్ చైర్మెన్ భూమల రంజిత్ కుమార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుదిరే వెంకటే, పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,సయ్యద్ ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాలు. ఎమ్మెల్యే**

దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడుతాయని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు.గురువారం మండలంలోని పొనకల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు దుర్గం లక్ష్మీ నారాయణ, సయ్యద్ ఫసి ఉల్లా,ఉప సర్పంచ్ అప్పాల జలపతి, ఈవో రాహుల్ గుప్తా, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, ముత్యం సతీష్, మోసిన్ ఖాన్,రజాక్,మున్ను తదితరులు పాల్గొన్నారు

## సిఫారసు లేఖల పేరిట మట్టి దందా అనేది నిరాదారం, సత్యదూరం

**శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్**



**మంచిర్యాల, 9 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సిఫారసు లేఖల పేరిట మట్టి దందా జరుగుతోందన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారం, సత్యదూరమని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ అంశం పై ఒక వార్తాపత్రిక లో (ప్రజా జ్యోతి కాదు) ప్రచురించిన వివరాలు వాస్తవాలకు దూరంగా ఉండి, కేవలం అపోహాలేనని స్పష్టం చేశారు.సింగరేణి సంస్థలో, ముఖ్యంగా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో మట్టి కేటాయింపులు కేవలం ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసమే జరుగు తున్నాయన్నారు. ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల ఆదేశాలు, విజ్ఞప్తులు మరియు కార్పొరేట్ అధికారుల అనుమతులతోనే మట్టి ఇవ్వడం జరుగుతుంద ని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో సాయంత్రం 6 గంటల లోపు మాత్రమే నిర్వహించబడుతుందని, ఆ తర్వాత ఎలాంటి కేటాయింపు లు ఉండవని వివరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వ్యక్తుల వినియోగానికి సింగరేణి నుంచి మట్టి తరలింపు జరగదని స్పష్టం చేశారు. ప్రతి ట్రిప్పును సంబంధిత ప్రాజెక్టు అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు.సింగరేణి ప్రాంతాల అభివృద్ధికే పరిమితమై, స్థానిక ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకే అనుమతులు ఇస్తున్నామని, అవినీతికి ఎలాంటి అవకాశం లేకుండా ప్రతీ వ్యవహారం పారదర్శ కంగా జరుగుతోందన్నారు. ఒకసారి మట్టి సంబంధిత విభాగాలకు అప్పగించిన తర్వాత వారి బాధ్యత మాత్రమే ఉంటుందని, దానితో సింగరేణికి సంబంధం ఉండదన్నారు.ఈ అంశంపై ఎవరైనా ఆధారాలతో ఫిర్యాదు చేస్తే నిష్పక్షపాత విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవినీతి ఆరోపణలు లేదా అనుమా నాలపై అధికారిక సమాచారం తీసుకుని ముందుగానే సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ మని ఎస్. అనిల్ కుమార్ వివరించారు.

## సామెల గ్రామపంచాయతీలో ప్రజలకు రేషన్ పంపిణి



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సామెల గ్రామపంచాయతీలో గురువారం ప్రజలకు మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేశారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని మండుటెండల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఈ చర్య చేపట్టినట్లు స్థానిక నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ వాడ్గురే సంతోష్, ఉపసర్పంచ్ రేపక నాగభూషణం చేతుల మీదుగా గ్రామస్థులకు రేషన్ బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేసవికాలంలో ఆహార భద్రతను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధ్రువీకరణలో గెజిటెడ్ అధికారుల సంతకాల నిబంధన తొలగించాలి

**ప్రజలు సంతకాల కోసం సమయ, ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారు**

**జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9 --** ప్రజా జ్యోతి జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) డేవిడ్‌కు వినతి పత్రం సమర్పించారు. రాథోడ్ రమేష్ తెలిపారు, జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు కుల ధ్రువీకరణ పత్రాలను పొందడానికి గెజిటెడ్ అధికారుల సంతకాల కోసం ఇబ్బందులు పడుతున్నారని. కొంతమంది అధికారులు సంతకాలు ఇవ్వడంలో నిరాకరిస్తుండటంతో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి సమయాన్ని, ధనాన్ని వృథా చేస్తున్నారు. కాబట్టి, సంతకాల నిబంధనలను తొలగించడం ద్వారా ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఈవీఎం గోదాం వద్ద పటిష్ట భద్రతా చర్యలు: జిల్లా కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదాం వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరిత తెలిపారు. గురువారం గోదాం నెలవారి తనిఖీ కోసం కలెక్టర్ సందర్శించారు. గేటుకు సీలుతో వేసిన తాళం, సీ.సీ. కెమెరాలను పరిశీలించి భద్రతా పర్యవేక్షణను మరింత కచ్చితంగా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు, ఈ.వి.ఎం. గోదాం వద్ద సీ.సీ. కెమెరాల పర్యవేక్షణ తో పాటు పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు జమీల్ శ్యాంలాల్, ముసాఫిర్ హుస్సేన్ పాల్గొన్నారు. అంతేకాక, కలెక్టరేట్ భవన సముదాయంలోని ఉద్యాన వనాన్ని పరిశీలించా రు. సందర్శకుల కు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా నీడనిచ్చే చెట్లు, పూల మొక్కలు పెంచాలని, పిచ్చి మొక్కలను తొలగించి స్థానంలో పండ్ల మొక్కలు వృద్ధి చేయాలని, వర్షాల వల్ల ఏర్పడిన గుంతలను రాక చేసి చదును చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాంకిడి మండలంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో నిరాశ

**నారాయణ గారి సేవలకు తక్కువ గుర్తింపు**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** వాంకిడి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుంపుగా ఎదు ర్కొంటున్న నిరాశ విషయంపై ఆం దోళన వ్యక్తం చేశారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నూలే నారాయణ గారు గత 40 సంవత్సరాలుగా పార్టీకి అద్భుతమైన సేవలు అందిస్తూ, కష్టకాలంలో కూడా కార్యకర్తలను కాపాడుతూ, పార్టీకి నిజమైన నిబద్ధత చూపిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. కాగా, 06.04.2025 నాడు వర్గీయంగా జరిగిన రేవంత్ రెడ్డి గారి సభకు కార్యకర్తలను బస్సులో తరలించడంలో మండలంలో అసమర్థత కనిపించింది. బస్సు తరలింపు కేవలం ఒక గ్రామ పంచాయతీకి పరిమితం చేయబడింది, ఇతర గ్రామాల కార్యకర్తలకు సమాచారం అందించబడలేదు. ఫలితంగా, సభలో పాల్గొన్న కార్యకర్తల సంఖ్య చాలా తక్కువగా గమనించబడింది. మండల అధ్యక్షులు ఈ పరిస్థితిని గమనించి, స్వయంగా బస్సులో కార్యకర్తలను తరలించడానికి ప్రయత్నించినప్పటికీ, బస్సులు నిండడంతో వారు తమ వ్యక్తిగత వాహనంలో సభకు చేరుకోవడం జరిగింది. ఈ పరిస్థితి మిగిలిన కార్యకర్తల్లో నిరాశను కలిగించింది. కాంగ్రెస్ కార్యకర్తలు మండలంలోని అన్ని పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ సమస్యను పీసీసీకి ముందుకు తెచ్చి, తమ బాధను వివరించేందుకు ముందున్నారు. వారు అంచనావ్యత్యాసం లేకుండా, పార్టీ లోపాలపై స్పష్టమైన అవగాహన కావాలని కోరుతున్నారు.

మొత్తం:

వాంకిడి మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీకు అంకిత భావం కలిగిన నేతలను గౌరవిస్తూ, ఈ నిరసన కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించాలనే ఆశ వ్యక్తం చేస్తున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** తొలి స్వాతంత్ర్య సమరయోధుడు మర్సుకొల రాంజీ గోండ్ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరంలో రాంజీ గోండ్ చేసిన త్యాగాలు అపారమని, దేశ స్వేచ్ఛ కోసం ఆయన చేసిన ప్రాణత్యాగం మహనీయమని, ఆయన పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. అనంతరం, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన రాంజీ గోండ్ చరిత్రను యువత తెలుసుకోవాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, మందగూడ సర్పంచ్ గోపాల్, రవ్ అహ్మద్, కనక నాగోరావ్, హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాంజీ గోండ్ సేవలను స్మరించుకున్నారు.

## జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లుగా ఎంపికైన కెమిస్టులకు ఘన సన్మానం



**జైపూర్, ఏప్రిల్ 09 ( ప్రజా జ్యోతి )** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లుగా ఎంపికైన ముగ్గురు కెమిస్టులకు ఘన సన్మానం నిర్వహించారు. గురువారం ప్లాంట్ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల సింగరేణి నిర్వహించిన అంతర్గత పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఎంపికైన అజ్మీర మోహన్, సంఘం శివశంకర్, గాదె శ్రీనివాస్‌లను అధికారులు, ఉద్యోగులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టిపిపి జనరల్ మేనేజర్ ఎం. నరసింహారావు మాట్లాడుతూ కృషి, క్రమశిక్షణ పట్టుదల అంకితభావం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన కెమిస్టులు తమ ప్రతిభతో సంస్థకు గౌరవం తీసుకువచ్చారని కొనియాడారు. అనంతరం ఎంపికైన ముగ్గురిని శాలువాలతో సన్మానించి, ఆఫీస్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నత పదవులు సాధించిన వారికి అధికారులు, సహోద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం (పీసీఎస్) (ఓ, ఎం) ఎం. మదన్ మోహన్, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ సిహెచ్. సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షుడు డి. పంతులా, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, డీజీఎం(ఆపరేషన్స్) సంతోష్ కుమార్, ఎస్ఈ(అనలైటికల్) సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడి టోల్ ప్లాజా కార్మికుల వద్ద సామాజిక ఉద్యమ నిధి సేకరణ

**సిఐటియు రాష్ట్ర కమిటీ ఏప్రిల్ 6--15 క్యాంపెయిన్ నిర్వహణ నిర్ణయం**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం టోల్ ప్లాజా కార్మికుల వద్ద సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ సందర్భంగా సామాజిక సంఘీభావ ఉద్యమ నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుంచి 15 వరకు తెలంగాణ రాష్ట్రంలో సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయానుసారం సామాజికన్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన తెలిపారు, ఈ క్యాంపెయిన్‌లో సిఐటియు అనుబంధ సంఘాలు, రాష్ట్రంలోని కార్మిక వర్గాలు సక్రియంగా పాల్గొని సామాజిక న్యాయ సాధన ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్యాంపెయిన్ ప్రకారం ఏప్రిల్ 8, 9, 10 తేదీల్లో కార్మికుల నుంచి సామాజిక ఉద్యమ నిధి సేకరణ జరగనుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ వెలిశాల క్రిష్ణమాచారి, తెలంగాణ టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అమృత హస్తం వెల్ఫేర్ సొసైటీలో అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు



**మంచిర్యాల, 9, ఏప్రిల్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల లోని అమృత హస్తం వెల్ఫేర్ సొసైటీలో అల్లు అర్జున్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు జరుపుకున్న ప్రియతమ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బి. నందు రాజ్ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల లోని తిలకనగర్‌లో అమృత హస్తం వెల్ఫేర్ సొసైటీలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడంతో పాటు ఫ్రూట్ పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్య రాజు, జాయింట్ సెక్రటరీ సాయి చరణ్, 23వ డివిజన్ కార్పొరేటర్ కర్రు శంకర్, మొహమ్మద్, వంశీ, మణికాంత్, శ్రీను, వినయ్, రాజు, బన్నీ, వాసు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. అల్లు అర్జున్ అభిమానులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ, అల్లు అర్జున్ గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయనకు నిండు నూరేళ్ల ఆయురా రోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. "జై బన్నీ... జై జై బన్నీ" అంటూ అభిమానులు నినాదాలు చేశారు.

# మార్కెట్ ఏరియాలో సుందరీకరణ పనులు ఎప్పటికి పూర్తి అయ్యేను...?





**తమ బాధలు తీరేది ఎప్పుడోనని ఆవేదనలో వ్యాపారస్తులు, వాహనదారులు, ప్రజలు**

**మంచిర్యాల, 9, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 58వ డివిజన్లో ఉన్న ప్రధాన మార్కెట్ ఏరియాలో చేపట్టిన సుందరీకరణ రోడ్డు విస్తరణ పనులు ఇంకా కొనసాగు తుండటంతో వ్యాపారస్తులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నెల మార్చి 14న గర్మిళ్ల ఫ్లైఓవర్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు దాదాపు 75 కోట్ల వ్యయంతో ప్రారంభించిన నాలుగు లైన్ల రహదారి పనులు నెమ్మదిగా సాగుతుండటంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ రహదారి పట్టణంలోని అత్యంత రద్దీ ప్రాంతంగా ఉండటంతో రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు భారీగా వాహన రాకపోకలు కొనసాగుతుంటాయి. రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ప్రయాణికులు కూడా ఇదే రహదారిని వినియోగిస్తుంటారు. ప్రస్తుతం రోడ్డుకు ఇరువైపులా బుల్డోజర్లతో తవ్వకాలు జరిపి మట్టిని వ్యాపార సముదా యాల ముందు కుప్పలుగా వేసేయడంతో రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరుకైన మార్గాల్లో ప్రయాణించాల్సి రావడం, మట్టి కుప్పల మధ్యగా వెళ్లాల్సి రావడం వల్ల తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. కొన్నిసార్లు వాహనాలు జారి పడే ప్రమాదం కూడా నెలకొంటోంది. అత్యవసర పనులతో వెళ్లే వారికి మరింత ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో పనుల నిమిత్తం రహదారిని పూర్తిగా మూసివేస్తూ బారికేడ్లు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వ్యాపారాల ముందు మట్టి కుప్పలు పేరుకుపోవడంతో కస్టమర్లు రావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వ్యాపారులు వాపోతున్నారు. దీంతో రోజువారీ వ్యాపారం గణనీయంగా తగ్గిందని వారు చెబుతున్నారు. అదే సమయంలో మట్టి కుప్పల మీదగా లేదా పక్కనుంచి వెళ్లాల్సి రావడంతో ప్రమాదాలు జరిగే అవకాశముందని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు లైన్ల రహదారి, మధ్యలో డివైడర్లు, పూల మొక్కలతో సుందరీకరణ జరిగితే పట్టణానికి కొత్త అందం చేకూరుతుందని భావిస్తున్నారు.

**కార్పొరేటర్ ఆవేదన......!**

బీజేపీ కార్పొరేటర్ బొట్ల అనిత మాట్లాడుతూ, మార్కెట్ ప్రాంతంలో పనుల కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. మొత్తంగా, అభివృద్ధి పనులు అవసరమైనప్పటికీ, అవి సమయానికి పూర్తి కాకపోవడం వల్ల వ్యాపారస్తులు, వాహనదారులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతు న్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఐ కే ఓసీ ఐకే-1ఏ ఇంటర్ ఏరియా ఫస్ట్ ఎయిడ్ పోటీలు




**మంచిర్యాల, 9, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** 56వ వార్షిక సేఫ్టీ ఫోర్ట్‌నైట్‌లో భాగంగా గురువారం ఐకే ఓసీ మరియు ఐకే--1ఏలో ఇంటర్ ఏరియా ప్రథమ చికిత్స పోటీలను నిర్వహించారు. కన్వీనర్ విజయ్ కుమార్ (డీజీఎం ఎస్ఎంటీసీ), డాక్టర్ లోక్నాథ్ రెడ్డి (మెడికల్ సూపరింటెండెంట్ ఆర్కే--8 డిస్పెన్సరీ), సాంబశివుడు (సీనియర్ మైనింగ్ సర్దార్ ఆర్కేఎస్‌టి)ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పని ప్రదేశాల్లో ఎవరైనా ప్రమాదాలకు గురైనప్పుడు అత్యవసర పరిస్థితుల్లో అందించే ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఫస్ట్ ఎయిడ్‌పై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రథమ చికిత్స సక్రమంగా అందిస్తే ప్రమాద తీవ్రతను తగ్గించడమే కాకుండా ప్రాణాలను కూడా కాపాడే అవకాశాలు పెరుగుతాయ న్నారు. వేసవి కాలంలో ఎండల నుంచి రక్షించుకోవడానికి నీరు, మజ్జిగ, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని ఫస్ట్ ఎయిడ్ కమిటీ కన్వీనర్ విజయ్ కుమార్, డాక్టర్ లోక్నాథ్ రెడ్డిలు సూచించారు. ప్రకృతికి విరుద్ధంగా జరిగే మైనింగ్ కార్యకలాపాల్లో ఉద్యోగుల ఆరోగ్యమే యాజమాన్యం ప్రధాన ధ్యేయమని ఐకే ఓసీ, ఐకే--1ఏ ప్రాజెక్టు అధికారి ఏ.వి. రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేసవి నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకే ఓసీ మరియు ఐకే--1ఏ ప్రాజెక్టు అధికారి ఏ.వి. రెడ్డి, ఐకే ఓసీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. నాగన్న, ఐకే--1ఏ మేనేజర్ జీ. శంకర్, కన్వీనర్ విజయ్ కుమార్ (డీజీఎం ఎస్ఎంటీసీ), డాక్టర్ లోక్నాథ్ రెడ్డి (మెడికల్ సూపరింటెండెంట్ ఆర్కే--8 డిస్పెన్సరీ), సాంబశివుడు (సీనియర్ మైనింగ్ సర్దార్ ఆర్కేఎస్‌టి), అధికారులు, సూపర్‌వైజర్లు, మైనింగ్ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ తో జీవన్ రెడ్డి ని కలిసిన జాన్సన్ నాయక్



**జన్నారం, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లతో ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ గురువారం రోజున మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డితో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాల లో భేటీ అయి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## వెదురుతో కళాకృతుల వర్క్‌షాప్‌కు విద్యుత్తు సౌకర్యం కల్పిస్తాం

**: జిల్లా కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం సాలేగూడాలో సి.ఎస్.ఆర్ నిధుల తో ఆర్.ఆర్.డి.ఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెదురుతో తయారు చేసే కళాకృతుల వర్క్‌షాప్‌ను గురువారం జిల్లా కలెక్టర్ హరిత సందర్శించారు. కలెక్టర్ హరిత మాట్లాడుతూ, వర్క్‌షాప్‌కు విద్యుత్తు సౌకర్యం కల్పించడమే కాక, కళాకృతులను తయారు చేసిన కార్మికులకు ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, వెదురు కలపను రాష్ట్రంలోని ప్రభుత్వ భూములు, అటవీ భూముల్లో సాగడానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. గతంలో వర్క్‌షాప్‌లో శిక్షణ పొందిన వారికి స్టై ఫండ్, కిట్స్, ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందించబడలేదు అని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని అందజేయడానికి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెదర సంఘం ప్రధాన కార్యదర్శి రాపాల శ్రీనివాస్, చేతి వృత్తుల కళాకారులు మహేంద్ర, నర్సయ్య, రాజేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**జన్నారం, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి)** జన్నారం మండల ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో గురువారం రోజున ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొని ఎన్.ఎస్.యూ.ఐ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ విద్యార్థి లోకానికి అండగా.. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యంగా.. దశాబ్దాలుగా ఎన్ ఎస్ యూ ఐ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు సోహైల్ షా, అజ్మత్ ఖాన్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో హృద్యంగా, ఘనంగా వీడ్కోలు వేడుక





**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 9** వాంకిడి మండలం బెండరా గ్రామపంచాయతీ పరిధిలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గురువారం రోజు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ప్రతమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హృద్యంగా, ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణంలో, ఆనందం మరియు భావోద్వేగాల నడుమ జరిగింది. వీడ్కోలు వేడుకలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన గాన, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సీనియర్లతో గడిపిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ జూనియర్లు తమ భావాలను వ్యక్తపరిచారు. కొందరు విద్యార్థులు ప్రసంగాల ద్వారా తమ గురువులు, స్నేహితుల పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంలో నవ్వులు, ఆనందం మధ్యే కొంత భావోద్వేగం కూడా వ్యక్తమైంది. ముగింపు దశకు చేరుకున్న ఈ విద్యా ప్రయాణం ప్రతి ఒక్కరికి గుర్తుండిపోయే అనుభూతిగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కనుకయ్య విద్యార్థులకు విలువైన సందేశం అందించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యంతో కృషి చేస్తే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, నైతిక విలువలతో ముందుకు సాగాలని, భవిష్యతులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజేతలను అభినందిస్తూ, చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోటీ భావన, స్నేహభావం పెంపొందిందని అధ్యా పకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దేవేందర్, స్వామి, సంధ్యారాణి, మల్లేశం, రాంచందర్, ప్రశాం త్, విలాష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. వారి మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు. మొత్తానికి, ఈ వీడ్కోలు వేడుక సీనియర్లకు మధురమైన జ్ఞాపకాలను మిగిల్చడమే కాకుండా, జూనియర్లకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. స్నేహం, ప్రేమ, గౌరవం, కృతజ్ఞతల సమ్మేళనంగా ఈ కార్యక్రమం అందరి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

## రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

: రామకృష్ణ రావు




**ఆసిఫాబాద్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ, ఏప్రిల్ 13--18న రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్–అలైవ్" రహదారి భద్రత కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లు, రవాణా, వైద్యం, విద్య, రహదారి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలో రహదారి భద్రతపై గ్రామ సభలు నిర్వహించి, కమిటీలు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలపై చర్చలు జరిపి, వాహనదారుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉపయోగం తప్పనిసరిగా ఉండాలి అని అన్నారు. జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, సంబంధిత శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిట్టపెల్లిలో రాజకీయ రగడ ఉపసర్పంచ్ ఆరోపణలకు సర్పంచ్ కౌంటర్




**జైపూర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)** జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో రాజకీయ రగడ మొదలైంది. ఉపసర్పంచ్ ఆరోపణలకు సర్పంచ్ కౌంటర్ వేశారు. సమావేశంలో ఉప సర్పంచ్ రాజశేఖర్ మాట్లాడిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని సర్పంచ్ కామెర మనోహర్ తెలిపారు. భూ అక్రమాలకు అవకాశం ఇవ్వనందున తనపై రాజకీయ కుట్ర జరుగుతోందని, కమిషన్ ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినా తాను లొంగలేదని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి పనులను పారదర్శకంగా నిర్వహిస్తూ అన్ని వార్డ్ సభ్యులతో సమానంగా పని చేస్తున్నానని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. అలాగే హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం, త్రాగునీటి పైప్‌లైన్ పనులు చేపట్టడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి మంజూరు చేసిన రూ.40 లక్షల సీసీ రోడ్ల పనులు ఉపసర్పంచ్ అడ్డంకుల వల్ల రద్దయినట్లు ఆరోపించారు. గ్రామ ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని, ఎలాంటి అవినీతికి తావు లేకుండా పని చేస్తానని సర్పంచ్ కామెర మనోహర్ వెల్లడించారు. ప్రజలు నిజానిజాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

## అటవీ శాఖ అధికారులను అడ్డుకున్న ట్రాక్టర్ యజమానులు



**జన్నారం, ఏప్రిల్9(ప్రజాజ్యోతి)** డిఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్, జన్నారం ఎఫ్డివో రామ్మోహన్ అటవీశాఖ అధికారులతో కలిసి గురువారం సాయంత్రం బాదంపెల్లి గోదావరి రేవు ను పరిశీలించడానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో బాదంపెల్లి గ్రామ శివారులో ట్రాక్టర్ యజమానులు, గ్రామస్తులు కలిసి అటవీశాఖ అధికారులను అడ్డుకున్నారు. గోదావరి నది నుండి ఇసుకను తీయకుండా అడవి శాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఇసుక లేకుంటే ఇళ్ల నిర్మాణాలు ఎలా జరుగుతాయని అటవీ శాఖ అధికారులను నిలదీశారు. దాదాపు రెండు గంటల పాటు అధికారులను అడ్డుకున్నారు. ఇసుక దొరకక ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం నుండి ఇసుక తెప్పించుకునే స్థోమత తమకు లేదని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వాపోయారు. లిఖిత పూర్వకంగా రాసి ఇస్తే ఆ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని డిఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

## ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఆత్రం సుగుణక్క

గోవింద్‌పూర్ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం గోవింద్‌పూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, ఇళ్ల నాణ్యత, వేగవంతంగా పూర్తి చేయడం గురించి సంబంధిత అధికారులు, లబ్ధిదారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**సుగుణక్క మాట్లాడుతూ:**

"ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల కలలను నిజం చేసే ముఖ్యమైన కార్యక్రమం. ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది." "నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలి." "గ్రామంలో రహదారులు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తాను." "గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాను." ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రామారావుపేటలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్





– 66 బైకులు, 3 ఆటోలు సీజ్

జైపూర్, ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని రామారావుపేట గ్రామంలో గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు.మండలంలోని సీఐ నవీన్,ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై భద్రతపై అవగాహన కల్పించారు. ఆస్తి నేరాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని,ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని,ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని 66 రెండు బైకులు వాహనాలు, 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన పత్రాలు కలిగి ఉండాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల భద్రత కోసం ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని,పోలీసులకు సహకరించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## బట్టుపల్లి చౌరస్తాను త కావేటి సమ్మయ్య చౌరస్తా గా నామకరణ బోర్డును ప్రారంభించిన ఎమ్మెల్సీ దండే విఠల్




ఏప్రిల్ 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి(ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణం బట్టుపల్లి చౌరస్తా వద్ద తెలంగాణ ఉద్యమ కారుడు,సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్యా చిత్రపటానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీదండే విఠల్ కాగజ్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ షాహీన్ సుల్తానా మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్యా సతీమణి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కావేటి సాయి లీలా కాగజ్ నగర్ మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి నివాళులు అర్పించి భట్టుపల్లి చౌరస్తాను కావేటి సమ్మయ్య చౌరస్తా గా నామకరణం చేసి బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నేడు మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ కావేటి సమ్మయ్య కు క గౌరవాన్నిఅందించారు.ఈరోజు ప్రజా ప్రభుత్వం కాగజ్ నగర్ పట్టణంలోని బట్టుపల్లి చౌరస్తాను కావేటి సమ్మయ్య చౌరస్తాగా నామకరణం చేసినట్లు ఆయన తెలిపారు.కావేటి సమ్మయ్య సతీమణి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కావేటి సాయి లీలా మాట్లాడుతూ కాగజ్ పట్టణంలోని బట్టుపల్లి చౌరస్తాకు స్థానిక ఎమ్మెల్సీ దండే విఠల్ చొరవతో మునిసిపల్ పాలకవర్గం ఏకగ్రీవ ఆమోదంతో కీర్తిశేషులు స్వర్గీయ కావేటి సమ్మయ్య చౌరస్తాగా నామకరణం చేసినందుకు వారి కటుంబ సభ్యులకు అభిమానులు ఎమ్మెల్సీ దండే విఠల్ కు పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్ షాహీన్ సుల్తానా పాలక వర్గ సభ్యులు ఎమ్మాజీ శారద సంతోష్,కచ్చకాయల జ్యోతి, వసిమ్మునిసా, కావేటి విజయ్ కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మాజీ సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు యూసఫ్ ఖాన్,కొండ్ర జగ్గ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కావేటి సమ్మయ్య అభిమానులు పాల్గొన్నారు

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన బిజెపి నా యకులు



కడెం, ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి) ఇటీవల ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అంకం మౌనిక మహేందర్‌ను కడెం మండలం సారంగాపూర్ గ్రా మానికి చెందిన బిజెపి నాయ కులు అంకం మౌనిక మహేం దర్ ను ఘణంగా సన్మానించి అభినందించారు. వారి నివా సంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి, శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖానాపూర్ గడ్డ పై బీజేపీ జెండా ఎగురవే సేలా కృషిచేసిన జిల్లా అధ్య క్షుడు రితేష్ రాథోడ్, బిజెపి నాయకులు, ఖానాపూర్ పట్ట ణ కౌన్సిలర్లకు ఈ సందర్భం గా కృతజ్ఞతలు తెలిపారు. భ విష్యత్తులో ఖానాపూర్ పట్ట ణ అభివృద్ధికి కృషి చేయాల ని కోరారు. ఇందులో సారం గాపూర్ గ్రామ బిజెపి అధ్యక్షు లు కోలా లక్ష్మీ నర్సయ్య, మా దాసు నర్సయ్య, సందు లింగ మూర్తి, అద్వలా సురేష్, కు మ్మరి నర్సయ్య, ప్రశాంత్ లు ఉన్నారు.

## ప్రణయ్ రాజ్ జ్ఞాపకార్థం విద్యా సామగ్రి పంపిణీ



దండేపల్లి ఏప్రిల్09(ప్రజాజ్యోతి ): మండలంలోని తాళ్లపేట గ్రామానికి చెందిన జిల్లపెల్లి ప్రణయ్ రాజ్ 2వ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రణయ్ జ్ఞాపకార్థం ఆయన సోదరుడు వినయ్, మిత్రులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకర్, యూత్ సభ్యులు అంజి, గణేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## జాడి లక్ష్మి, రేణుక భూమిపై కబ్జా యత్నం...

కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్





కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రి ల్ 9 వాంకిడి మం డలం కనర్గాం గ్రామపంచాయతీ లో భూమి వివా దం ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామానికి చెందిన జాడి లక్ష్మి (భర్త: లక్ష్మణ్ -- మృతి) మరియు జాడి రేణుక (భర్త: తుకారం మృతి) వారికి చెందిన భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామస్థుల వివరాల ప్రకారం, ఈ భూమిని లక్ష్మి మరియు రేణుక వారి కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం వినియోగిస్తున్నారు. అయితే, అదే గ్రామానికి చెందిన జాడి ఆనందరావు, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఇంజనీర్‌గా పనిచేస్తూ, తన ప్రభావం మరియు ఆర్థిక శక్తిని ఉపయోగించి భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని భూమిని పరిశీలించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరిపిన సమయంలో గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా ఆ భూమి లక్ష్మి మరియు రేణుక వారిదేనని ధృవీకరించినట్లు తెలిసింది. అయితే, ఈ పరిణామాల తర్వాత కూడా జాడి ఆనందరావు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పెద్దలు గంగారాం, నాగరావే, భీమ్రావు, నికోడే రమేష్ తదితరులు సంబంధిత అధికారులను కలిసి వెంటనే కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, భూమి రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను గట్టిగా కోరుతున్నారు.

# సింగరేణిలో కారుణ్య నియామకాలపై ప్రత్యేక కథనం

**సింగరేణిలో కారుణ్య నియామకాలపై "కరుణ" ఇక కలేనా...?**

**ఒకవైపు మెడికల్ బోర్డు పెట్టక కార్మికుల ఇబ్బందులు**

**మరోవైపు కారుణ్య నియామకాలు పొందిన డిపెండెంట్‌లకు నియామక పత్రాలు రాక ఆందోళన**

**మెడికల్ బోర్డు రద్దుకు కుట్ర జరుగుతోందని ప్రతిపక్ష సంఘాల ఆరోపణలు**




**మంచిర్యాల, 10 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణిలో కారుణ్య నియామకాల అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. కారుణ్య నియామకాలపై "కరుణ" కలగానే మిగిలిపోతుందేమో నన్న ఆందోళన సింగరేణి కార్మికులు, వారి డిపెండెంట్‌లలో వ్యక్తమవుతోంది. మెడికల్ బోర్డు లేక నిలిచిపోయిన ప్రక్రియ గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు ఏర్పాటు కాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మెడికల్ బోర్డు ద్వారానే అనారోగ్య కారణాలతో ఉద్యోగానికి అనర్హులైన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించే ప్రక్రియ కొనసాగుతుంది. అయితే బోర్డు ఏర్పాటు ఆలస్యమవుతుండటంతో ఈ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయినట్టే అయింది.ప్రస్తుతం మెడికల్ బోర్డు కోసం వందలాది మంది కార్మికులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మెడికల్ బోర్డులో అన్‌ఫిట్‌గా తేలిన కార్మికుల వారసులు ఫిట్‌గా గుర్తింపుపొందినప్పటికీ, వారికి నియామక పత్రాలు అందక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దాదాపు 600 నుంచి 800 మంది వరకు డిపెండెంట్‌లు ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న పరిస్థితి నెలకొందని తెలిసింది.సంఘాల విమర్శలు -- ప్రభుత్వంపై ఆరోపణలు ఇదిలా ఉండగా, సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై కార్మిక సంఘాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో పాటు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, బిఎంఎస్, హెచ్‌ఎంఎస్, సిఐటీయూ వంటి ప్రతిపక్ష కార్మిక సంఘాలు ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మెడికల్ బోర్డును ఉద్దేశపూర్వకంగా రద్దు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నాయి ఈ సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కార్మికుల హక్కులను దెబ్బతీసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, మెడికల్ బోర్డును రద్దు చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సీఎం హామీ... కార్మికుల్లో ఆశలు కాగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మెడికల్ బోర్డు రద్దు కాదని స్పష్టం చేశారు. సింగరేణి ఉద్యోగులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మెడికల్ బోర్డు కొనసాగుతుందని, వారసులకు ఉద్యోగాలు వస్తాయని హామీ ఇచ్చారు. దీంతో మెడికల్ బోర్డు ఏర్పాటు కోసం, తమ వారసులకు ఉద్యోగాల కోసం ప్రస్తుతం ఉద్యోగంలో కొనసాగుతున్న సింగరేణి ఉద్యోగులు కళ్లకు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. రెండేళ్ల సర్వీస్ నిబంధనతో పెరిగిన టెన్షన్ ఈ బోర్డుకు వెళ్లాలంటే ఉద్యోగి కనీసం రెండు సంవత్సరాల సర్వీస్ కలిగి ఉండాలి. రెండేళ్లకు ఒక్క రోజు తక్కువ ఉన్నా మెడికల్ బోర్డుకు అనర్హుడిగా మెడికల్ ఉత్తర్వుల ప్రకారం పరిగణిస్తారు. మెడికల్ బోర్డు ఏర్పాటు ఆలస్యం కావడంతో చాలామంది తమ సర్వీస్ కాలం రెండేళ్లలోపు ఉండటంతో అవకాశాన్ని కోల్పోతామేమోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విజిలెన్స్ విచారణతో మరింత అనిశ్చితి ఇంకో ముఖ్యమైన అంశంగా, మెడికల్ బోర్డు వ్యవహారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేసిన ప్రకటనలు సంచలనంగా మారాయి. కారుణ్య నియామకాలు ప్రారంభమైన నాటి నుంచి 2025 వరకు జరిగిన అన్ని మెడికల్ బోర్డులపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని సూచించడం గమనార్హం.దీంతో భవిష్యత్తులో కారుణ్య నియామకాల పరిస్థితి ఏ విధంగా ఉండబోతోందనే దానిపై కార్మికుల్లో మరింత ఆందోళన నెలకొంది.సంఘాల ఐక్యత లోపం -- సమస్యకు అడ్డంకి ఇక్కడ మరో ముఖ్యమైన అంశం కార్మిక సంఘాల పాత్ర. సింగరేణిలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉండగా, ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘంగా ఉంది. అదేవిధంగా హెచ్‌ఎంఎస్, బిఎంఎస్, సిఐటీయూ సంఘాలు కూడా తమ తమ డిమాండ్లు వినిపిస్తున్నాయి.అయితే ఈ ఐదు జాతీయ కార్మిక సంఘాలు ఒక్క తాటిపైకి రావడంలో విఫలమవుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ఎవరికి వారే వ్యవహరిస్తుండటంతో సమస్య పరిష్కారం ఆలస్యమవుతోందని కార్మిక వర్గాలు భావిస్తున్నాయి. ఐక్య పోరాటమే పరిష్కారమా? ఈ ఐదు జాతీయ కార్మిక సంఘాలు స్వలాభాలను పక్కనపెట్టి ఒకే వేదికపైకి వచ్చి కూటమిగా ఏర్పడి ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురాగలిగితేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ విషయం సంఘాలకు తెలిసినా, సమన్వయం లోపించడం వల్ల నష్టం మాత్రం కార్మికులకే జరుగుతోంది. మానవతా దృక్పథంతో చర్యలు అవసరం ఈ పరిస్థితుల్లో స్వయంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి, తమ వారసులకు ఉద్యోగాలు రావాలని ఎదురుచూస్తున్న సింగరేణి ఉద్యోగులకు న్యాయం చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంది. ముగింపు: "కరుణ" మాటల్లోనే మిగిలిపోతుందా? సింగరేణిలో కారుణ్య నియామకాల అంశం ఇప్పుడు కీలక దశలో ఉంది. ప్రభుత్వం, యాజమాన్యం, కార్మిక సంఘాలు సమన్వయంతో ముందుకు వస్తేనే సమస్య పరిష్కారం సాధ్యమవుతుంది.లేకపోతే "కరుణ" అనే పదం కేవలం మాటల్లోనే మిగిలిపోయి, కార్మిక కుటుంబాల ఆశలు కలగానే మిగిలిపోవచ్చన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## పాతట్ల గూడా వాగు పరిసరాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు

**సిర్పూర్ (టి)కు చెందిన నలుగురి పై కేసు నమోదు, జెసీబితో పాటు రెండు ట్రాక్టర్లు స్వాధీనం**

**సబ్ ఇన్స్పెక్టర్ డి. సాగర్ సిర్పూర్ (టి)**

**ఏప్రిల్ 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం పాతట్ల గూడ పరిసరాలోని వాగులో అక్రమంగా ఇసుక తవ్వ కాలు జరుగుతున్నాయని పోలీసులకు అందిన పక్క సమాచారంతో పోలీస్ సిబ్బంది తోపాటు ఎస్ ఐ డి. సాగర్ అట్టి ప్రదేశానికి చేరుకొని దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక జేసీబీతో పాటు రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం తీసుకున్నామని అన్నారు అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించిన సిర్పూర్ (టి) మండలానికి చెందిన నలుగురిపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సాగర్ తెలిపారు. అనంతరం ఎస్ఐ. డి. సాగర్ మాట్లాడుతూ.... ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు అధికారుల పర్మిషన్ లేకుండా ఇసుక తరలించ వద్దని అన్నారు మైనింగ్ అధికారుల అనుమతి లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక మట్టి, మొరం తవ్వకాలు జరిపినట్లైతే కఠిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాగర్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి) హోటల్ లలో అక్రమంగా వాడుతున్న రాయితీ సిలిండర్ లు పట్టివేత

**సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు**

**జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రాజ్ కుమార్, శ్రీనివాస్, ఎస్సై, డి. సాగర్**



**ఏప్రిల్ 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం కేంద్రంలో జిల్లా ఇన్ఫోర్స్మెంట్ అధికారుల కు అందిన పక్క సమాచారం మేరకు పోలీస్ అధికారులతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో సిర్పూర్ (టి) మండల కేంద్రం లోని బస్టాండ్ ఏరియాలోని పలు హోటల్ లలో అక్రమంగా రాయితీ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లు వాడుతుండ పట్టుకొని సీజ్ చేశామని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రాజ్ కుమార్, శ్రీనివాస్ తెలిపారు. అనంతరం వీరు మాట్లాడుతూ.. సిర్పూర్ (టి) పోలీసుల సహకారంతో రెవెన్యూ అధికారి (గిర్ధవర్) ప్రవీణ్ తో కలిసి వ్యాపార సము దాయాలను సంయుక్తంగా తనిఖీ నిర్వహించగా 1.ఇమ్రాన్ హోటల్ అల్ఫా లో (1)2.ప్రేమ్ ఫాస్ట్ఫుడ్ సెంటర్లో(1) అదేవిధంగా 3.అమల్ సర్కార్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో(1) డొమెస్టిక్ సిలిండర్లను వాడుతుండగా పట్టుకొని సీజ్ చేశామని తెలిపారు.ఎల్పిజి రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆర్డర్ ఇతర సంబంధిత చట్టాలకు విరుద్ధంగా రాయితీ డొమెస్టిక్ సిలిండర్ వినియోగిస్తున్న వీరిపై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రెవెన్యూ గిర్ధవర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## 'మన ఇసుక వాహనం' రేట్ చార్ట్ ఆవిష్కరణ




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 9 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో 'మన ఇసుక వాహనం' రేట్ చార్ట్‌ను గురువారం కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ఇసుక విక్రయాల్లో పారదర్శకత పెరిగి, ప్రజలకు నిర్మాణ అవసరాల కోసం ఇసుక సులభంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంఐవి యాప్ లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సరైన చెల్లింపు చేసి ఇసుకను బుక్ చేసుకునే విధానం అమల్లోకి తీసుకువచ్చారు. అదనంగా, జిల్లాలోని లోకేశ్వరం మండలంలో ఉన్న సాథ్‌గావ్, బిలోలి ఇసుక రీచ్‌లు "మన ఇసుక వాహనం " ఆన్‌లైన్ పోర్టల్‌లో ప్రారంభించ బడ్డాయి.ప్రజలు ఈ ఆన్‌లైన్ విధానాన్ని వినియోగించి పారదర్శ కంగా ఇసుకను పొందగలరని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏడి మైన్స్ హరి ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ అటవీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**లంచం కేసులో ఇద్దరు అధికారులు అరెస్ట్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా బోథ్ పట్టణ కేంద్రంలోని అటవీ శాఖ కార్యా లయంలో గురువారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాం డెడ్ పట్టు పడ్డారు. జూనియర్ అసిస్టెంట్ పరశురాం లంచం స్వీకరిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.వివరాల ప్రకారం, ఎన్ఆర్ఇజీఎస్ పనుల నిమిత్తం మొక్కలకు నీళ్లు పోసిన వ్యక్తికి రావాల్సిన 509, 000 బకాయి చెక్కును మంజూరు చేసేందుకు 15000 రూపాయలు లంచం నగదు తీసు కుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. జూనియర్ అసిస్టెంట్ పరశురాం ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ ఓ) ప్రణయ్ కుమార్ ను డ బ్బులు తీసుకున్నట్టు ప్రా థమి కంగా నిర్ధారించారు.ఈ కేసు లో ఎఫ్ఆర్ఓ ప్రణయ్ కుమా ర్ (ఎ1), జూనియర్ అసి స్టెం ట్ పరశురాం (ఎ2)గా కేసు న మోదు చేసి ఇద్దరినీ అరెస్ట్ చే శారు. సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకుని మరిన్ని వి వరాలు సేకరిస్తున్నామని ఏసి బి అధికారులు తెలిపారు. అ రెస్ట్ చేసిన ఇద్దరు అధికారు ల ను కరీంనగర్‌లోని అవినీతిని రోధక శాఖ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ మధు వెల్లడించారు.

## రాజంపేట అంగన్వాడి కేంద్రం సందర్శన

**ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో వార్డు సభ్యుల పాత్ర**




**ఆసిఫాబాద్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాన్ని గురువారం గురువారం స్థానిక అధికారులు, వార్డు సభ్యులు పరిశీలించారు. ఈ సందర్శనలో కేంద్రంలోని సదుపాయాలు, పిల్లలకు అందుతున్న సేవలు, అలాగే ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. వార్డు సభ్యులు గులాం జావిద్ మరియు కిషోర్ అంగన్వాడి కేంద్రంలో ఉన్న లోపాలను వివరించి, వాటి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనుకున్నారు. వారు ప్రధానంగా సౌకర్యాలు, విద్యుత్, ఆటపాటా వస్తువులు మరియు ఆహార సరఫరా వంటి అంశాలపై దృష్టి పెట్టారు.సర్పంచ్ బుర్రా పోచయ్య గారు గ్రామ అభివృద్ధి కోసం స్థానిక అధికారుల, వార్డు సభ్యుల, మరియు అంగన్వాడి సిబ్బంది కలిసి పనిచేయాలని హామీ ఇచ్చారు. అలాగే, ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వానికి చేరవేయడంలో వార్డు సభ్యుల పాత్ర చాలా ముఖ్యమని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్శన ద్వారా, అంగన్వాడి కేంద్ర సేవల నాణ్యతను పెంచడానికి, సమస్యలను త్వరగా పరిష్కరించడానికి మరియు పిల్లలకు మరింత మెరుగైన వాతావరణం అందించడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.వారు పేర్కొన్నారు

## సిఐ కుమారస్వామి ఆధ్వర్యంలో మాదక మాదకద్రవ్యాలు, మూఢనమ్మకాలపై పోలీస్ కళాజాత బృందం ద్వారా ప్రజలకు అవగాహన



**ఏప్రిల్ 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గం లోని పెంచికల్ పేట్ మండలం చేడువాయి గ్రామంలో మూఢన మ్మకాలు, మాదకద్రవ్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిఐ కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీస్ కళా జాతక బృందం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళా జాతక బృందం నాటికలు, పాటల ద్వారా మూఢనమ్మకాల దుష్ప్రభావాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను స్పష్టంగా వివరించారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ సం దర్భంగా సిఐ కుమారస్వామి మాట్లాడుతూ, సమాజంలో మూఢ నమ్మకాలు మరియు మాదకద్రవ్యాల వినియోగం ప్రమాదకర మని, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహక రించాలని పిలుపునిచ్చారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు.ఈ కా ర్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్, కళాజాత బృందం సభ్యులు పోలీస్ సిబ్బంది,యువకులు,గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకం క్రింద 8 మందికి నియామక పత్రాలు

**కొమురం భీం జిల్లా కలెక్టర్ కె.హరిత**




**ఏప్రిల్ 9, సిర్పూర్ (టి)నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో కారుణ్య నియామకం క్రింద 8 మందికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రజస్వ మండల అధికారి లోకేశ్వరరావులతో కలిసి అర్హులైన 8 మందికి కారుణ్య నియామక పత్రాలు ఇచ్చామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు అట్టి సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతూ! నియామక పత్రాలు పొందిన వారు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా పారదర్శకతతో జవాబు దారితనంతో నిర్వహిం చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సహకారంతో లోడ్పల్లి లో సీసీ కెమెరాల ఏర్పాటు

**పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్**



**ఏప్రిల్ 9, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని పెంచికల్ పేట్ మండలంలోని లోడ్పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సహకారంతో ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో భద్రతా పరిరక్షణను మరింత బలోపేతం చేయడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.గ్రామంలోని ముఖ్య కూడళ్లలో, రహదారుల వద్ద ఈ సీసీ కెమెరాలను అమర్చడం జరిగింది. ఈ సీసీ కెమెరాల వల్ల అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించవచ్చని, నేరాల నియంత్రణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని,గ్రామ పంచాయతీ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించారని అన్నారు . గ్రామ ప్రజలు పోలీసుల ఈ చర్యను స్వాగతిస్తూ, భద్రత కోసం ఇలాంటి చర్యలు మరింత అవసరమని అభిప్రాయపడ్డారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** మండలంలోని న్యూ కన్జర్ గ్రామంలో గురువారం రోజున బంటు సుశీల నూతన ఇందిరమ్మ ఇల్లుకు జాదవ్ అంబాజీ మండల ప్రత్యేక అధికారి గృహప్రవేశం చేశారు. గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు త్వరిత గతిన గృహప్రవేశాలు నిర్వహించి పూర్తి చేయాలని తెలియ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారునికి సర్పంచ్ కి స్పెషల్ ఆఫీసర్ సన్మానం చేశారు. కార్యక్రమంలో శ్రీమతి రాధా రాథోడ్ ఎంపీడీవో మోహన్ రెడ్డి సర్పంచ్, ముత్యం ఉపసర్పంచ్, షబానా పంచాయతీ కార్యదర్శి, ఐకెపి మహిళలు పాల్గొన్నారు.

## ఫీజుల కోసం విద్యార్థులపై మానసిక దాడి

**పరీక్షల సాకుతో విద్యార్థులను వేధిస్తున్న ప్రయివేట్ కా ర్పొరే ట్ విద్యా సంస్థలు**

**మెస్రం భాస్కర్,ఏఐవైఎఫ్ జి ల్లా కార్యదర్శి**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యా పారంగా మార్చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నా యని విద్యార్థుల భవిష్యత్తు కు నిలయాలు గా ఉండాల్సిన పాఠశాలలు నేడు కేవలం ఫీజుల వసూలు కేంద్రాలుగా మారిపోవడం విచారకర మని ఏఐవైఎఫ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం చివరి మాసంలో వార్షిక పరీక్షలు ఉంటాయని సంవత్సరం అంత చదువుకున్న విద్యార్థులు వార్షిక పరీక్షలలో తమ ప్ర తిభ ను తెలుసుకోవడానికి దోహద పడే పరీక్షలకు సన్నద్ధం అవుతుంటే పరీక్షల సమయంలో విద్యార్థులను ప్రోత్స హించాల్సింది పోయి, ఫీజులు చెల్లించలేదన్న నెపంతో వారిని మానసిక వేదనకు కొన్ని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాల లు గురిచేస్తున్నాయని ఆయన అన్నారు.. విద్యాశాఖని బంధనలను పాటించడంలో వైఫల్యం చెందే విద్యాసంస్థలు ఫీజుల వసూలులో మాత్రం నిక్కచ్చిగా ఉంటారని ప్రభు త్వ ఆదేశాలను బేకతార్ చేసి అధిక ఫీజులు వసూలు చేయ డమే కాకుండా ఇంకా ఫీజుల కోసం పిల్లలను మానసికంగా గురి చేయడమే విద్యా బోధన అందిస్తున్నామని చెప్పడం సబబు కాదని ఆయన అన్నారు. ఫీజుల కోసం అభంశుభం తెలియని విద్యార్థులను క్లా సుల నుండి బయటకు పంపి, ప్రిన్సిపల్ గది ముందు గంటల తరబడి నిల బెట్టడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అన్నారు. అంతటితో ఆగకుం డా, విద్యార్థుల చేతికే ఫోన్లు ఇచ్చి వారి తల్లిదండ్రులకు ఫోన్ చేయించి ఫీజులు అడగాలని ఒత్తిడి చేయడం అత్యంత అమానుషమైన చర్య అన్నా ు.తల్లిదండ్రులపై అధిక భారం మోపితే ఏ విధంగా ఫీజులు చెల్లించగలరని ఆయన మాట్లాడారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రశాంతం గా చదువుకోవా ల్సింది పోయి, ఇలాంటి అవమానాలకు గురికావడం వారిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అనేక పాఠశాలల్లో ఇదే తరహా ధోరణి కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. విద్యా హక్కు చట్టాలను తుంగలో తొక్కుతూ, కేవలం ధనా ర్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రైవేట్, కార్పొరేట్, పాఠ శాలల ఆగడాలను ఏఐవైఎఫ్ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. ఫీజు ల పేరుతో వి ద్యార్థుల వేధింపులను అడ్డు కోకపోతే భవిష్యత్తులో విద్యా వ్యవస్థ మరింత దిగజారిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి, ఈ విద్యాసంస్థలు అయిన విద్యార్థులను వేధిస్తే తక్షణమే ఆయా పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేరడిగొండ వార్డు సభ్యురాలు కవిత సంతోష్ సింగ్ కు ఘన సన్మానం



**నేరడిగొండ, ఏప్రిల్ 9: ప్రజాజ్యోతి :** నేరడిగొండ మండల కేంద్రంలోని వార్డు సభ్యురాలిగా వరుసగా రెండోసారి ఘన విజయం సాధించిన సాబ్లే కవిత సంతోష్ సింగ్ కు గుత్పాల గ్రామానికి చెందిన యువ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. గుత్పాల గ్రామానికి చెందిన యువ నాయకులు ఉడుగుల అభిలాష్, దావుల దినేష్‌లు గురువారం నేరడిగొండ మండల కేంద్రంలో ఆమెను కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వార్డు అభివృద్ధిలో కవిత సంతోష్ సింగ్ చేస్తున్న కృషిని, ఆమె పనితీరును ప్రజలు గుర్తించి రెండోసారి పట్టం కట్టడం అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆమె ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. వరుసగా రెండోసారి తనను గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా కవిత సంతోష్ సింగ్ పేర్కొన్నారు. తనపై ఉన్న అభిమానంతో వచ్చి సన్మానించిన యువ నాయకులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన కలెక్టర్ ఎస్పీ ఎఎస్పీ అదనపు కలెక్టర్ సబ్ కలెక్టర్లను ఘనంగా సన్మానించిన దేవస్థానం అధికారులు



**బాసర ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలో ఈ నెల 6 న దేవస్థాన అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమం నిమిత్తం విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ పర్యటనను విజయవంతంగా పూర్తి చేయుటలో తన వంతు పాత్ర పోషించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఎ.ఎస్.పి సాయికిరణ్ ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లని సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ లను గురువారం ఆలయ నిర్వహణ అధికారి ఆదేశాల మేరకు వారి వారి కార్యాలయాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి ప్రసాదం శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బాసర శ్రీనివాస సరస్వతి దేవస్థానం తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ గంగ శ్రీనివాస్ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి వేద పండితులు నవీన్ శర్మ సంజయ్ ఆచార్య తదితరులు ఉన్నారు

## ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా బీర్ ఎస్ దక్కించుకోవడం

**జాన్సన్ నాయక్ కృషి సన్మానించిన కేటీఆర్**



**ఖానాపూర్ ఏప్రిల్ 9( ప్రజా జ్యోతి )** ఇటీవల జరిగిన ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో అధికార పార్టీ ఈ పదవులు దక్కకుండా బిజెపి బి ఆర్ ఎస్ పొత్తుల భాగంగా వైస్ చైర్మన్ బి ఆర్ఎస్ కు దక్కడం పట్ల తెలంగాణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ ను సత్కరించి అభినందించారు రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసి ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు

## భీమా చెక్కు అందజేత




**బోథ్, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన పసుల లస్మయ్య తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారుడు కొన్ని నెలల క్రితం మరణించారు. దీంతో బ్యాంక్ మేనేజర్ సాయినాథ్ గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన కింద రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకు మృతుడితోపాటు మరో ఐదు మంది సభ్యులకు భీమా చెక్కులను అందజేసినట్లుగా పేర్కొన్నారు. భీమా చేసుకోవడం మూలంగా కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా తోడ్పడే ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి, కార్యదర్శి శిరీష, సదాశివ్, దినేష్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కమిటి ఇంచార్జి గా ఎంబడి రాకేష్



**లక్ష్మణ చాంద ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** లక్ష్మణచాంద మండల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కమిటీ నియామక ఇంచార్జ్ గా డీసీసీ కార్యదర్శి ఎంబడి రాకేష్ ను డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గురువారం రోజున నియమించారు. ఈ సందర్భంగా వెంబడి రాకేష్ మాట్లాడుతు మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ లెవెల్ కమిటీలు నిర్ణయిక పాత్ర వహిస్తాయని, పార్టీకి సేవ చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, సీనియర్లు,అర్హులైన వారికి ప్రాధాన్యత క్రమంలో పదవులు కట్టబెట్టడం జరుగుతుందని తెలిపారు. లక్ష్మణ చాంద మండల బూత్ లెవెల్ కమిటీ నియామక ఇన్చార్జిగా నియమించినందుకు డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ కు ధన్యవాదాలు తెలిపారు.